ఆంధ్రజ్యోతి

కర్నూలు

16 పేజీలు

గురువారం 31-1-2013



# క్రియ లర్నింగ్ స్టూడియో ప్రారంభం



క్రియ లర్నింగ్ స్టూడియోను ప్రారంభిస్తున్న దృశ్యం

కర్నూలు(న్యూసిటీ): నగరంలోని శ్రీలక్ష్మి విద్యా సంస్థల్లో క్రియ లర్నింగ్ స్టూడియోను జిల్లా సంయుక్త సర్వోన్నతాధికారి కె.కన్నబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియ ద్వారా ప్రతి విషయాన్ని విద్యార్థులు అనుభవ పూర్వకంగా పూర్తి విషయ పరిజ్ఞానం పొందే అవకాశం ఉంటుందన్నారు. డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ ఎల్ఆర్ జయంతి మాట్లాడుతూ నేటి విద్యా రంగంలో పోటీ తత్వాన్ని ఎదుర్కొనేందుకు క్రియ లర్నింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఎల్. మాధవీలత మాట్లాడుతూ మహానగరాల్లో అందిస్తున్న విద్యకు ధీటుగా తమ విద్యా సంస్థలు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాయని తెలిపారు.